ధీరూభాయి అంబాని

# ఎదురీత

ఆశ, ధైర్యం, పట్టుదలతో శిఖరాగ్రం చేరిన ఒక విజేత కథ

తొలిపలుకు

**శ్రీ ముకేష్ అంబాని**

'ధీరూభాయిజమ్' పుస్తక రచయిత

**ఎ.జి. కృష్ణమూర్తి**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | తొలిపలుకు | 9 |
| | నామాట | 13 |
| | ధీరూభాయి అంబాని | 27 |
| | ఉపోద్ఘాతం | 30 |
| 1. | ఎదురీత | 33 |
| 2. | చిన్నవయస్సులోనే దేశ స్వాతంత్ర్య సమరంలో... | 81 |
| 3. | పూర్తి నమ్మకం – తన జీవన విధానం | 91 |
| 4. | సవాళ్ళే ఊపిరి | 101 |
| 5. | అసాధ్యమా? అంటే ఏమిటి?? | 109 |
| 6. | గొప్ప మనసున్న నాయకుడు | 115 |
| 7. | ధీరూభాయి వేసిన చెరగని ముద్ర | 121 |
| | మలిపలుకు | 159 |
| | రచయిత పరిచయం | 163 |

# ధీరూభాయి అంబాని

28 డిశంబరు 1932న జన్మించిన ధీరూభాయి అంబానీ తల్లి జమునా బెన్, తండ్రి హీరాచెంద్ అంబాని గారు. వీరి ఐదో సంతానం ధీరూభాయి. తన 17వ ఏట, స్వగ్రామం గుజరాత్‌లోని చోర్‌వాడ్‌ని వదలి, ఉద్యోగార్థం ఎడెన్ చేరుకుని, అక్కడున్న ఎ.బెస్ & కంపెనీలో పనిచేయటం ప్రారంభించారు. తొమ్మిదేళ్ళ అనంతరం, మాతృదేశానికి తిరిగివచ్చి ముంబాయిలో రిలయన్స్ కమర్షియల్ కార్పొరేషన్‌ను ప్రారంభించారు. అది ఒక ట్రేడింగ్ సంస్థ – అంటే కొనుగోళ్ళు, అమ్మకాలు నిర్వర్తించే సంస్థ అన్నమాట. వంట దినుసులతో మొదలైన ట్రేడింగ్ వ్యాపారం, క్రమంగా యార్న్ (నేత దారాలు) దాకా విస్తరించింది. అక్కడ్నుంచి ఎదిగి, 1966లో తమ సొంత బట్టల ఉత్పత్తి మిల్లును స్థాపించారు అహ్మదాబాద్‌కు చెందిన నరోడా ప్రాంతంలో.

అంచెలంచెలుగా ఎదుగుతూ, తమ సొంత ఉత్పాదనలను మొదలుబెట్టారు బట్టలకు సంబంధించిన అన్ని రంగాలలో. మొదటగా బట్టలు, ఆపై వాటికి అవసరమైన నేత దారాలు, ఆపై ఆ దారాలను తయారుచేసే పాలియస్టర్, పాలియస్టర్ ఉత్పాదనకు అవసరమయ్యే పెట్రో కెమికల్సు, ఆ పెట్రోకెమికల్సు ఉద్భవించే ముడిచమురు ఇంకా గేస్, వీటన్నిటికి మూలకారణమైన ముడిచమురుకై భూగర్భ పరిశోధన... బట్టలతో మొదలైన చిన్న వ్యాపారం, అనుబంధ విభాగాలలో విస్తరించి, చివరకు భూమిలోంచి ముడి చమురును వెతికి, వెలుపలికి లాగే వ్యాపారంగా ఎదిగింది. ఫలితం వేలకోట్ల వ్యాపారం, ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంస్థకి, సంస్థను స్థాపించిన ధీరూభాయి గారికి.

1977లో రిలయన్స్‌ను పబ్లిక్ లిమిటెడ్ సంస్థగా మార్చారు. ఈ మార్పు దేశంలోనే మరో గొప్ప మార్పుకి నాంది పలికింది. కొన్ని సంస్థలలో, కొంతమంది ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉన్న స్టాక్ మార్కెట్, రిలయన్స్ రంగప్రవేశంతో ఒక్కసారిగా, మధ్యతరగతి వారికి చేరువయింది. ధీరూభాయి మధ్య తరగతి వారిలో మొదటిసారిగా

ఒక నమ్మకాన్ని విశ్వాసాన్ని కలుగచేసారు – స్టాక్ మార్కెట్‌లో మధ్య తరగతి వారు కూడా పెట్టుబడులు చేసి లాభాలు పొందవచ్చని. ఎలా అంటే, రిలయన్స్ షేర్స్ కొనుగోలు చేసి వేలల్లో మధ్య తరగతివారు రిలయన్స్‌లో షేర్ హోల్డర్స్‌గా మారారు. అనూహ్యమైన లాభాల నార్జించారు.

దీంతో ఒక కొత్త 'పెట్టుబడి వరవడి' మొదలయింది. అదే స్టాక్ మార్కెట్స్‌లో లక్షల్లో మధ్యతరగతి భారతీయుల ప్రవేశం.

అతి కొద్ది కాలంలో, పాతికేళ్ళలోపే రిలయన్స్ ఇండస్ట్రీస్ దిన దిన ప్రవర్ధమానమై, ఫార్చ్యూన్ 500 (Fortune 500) కంపెనీస్‌లోకి ప్రవేశించింది. (ఫార్చ్యూన్ అనే అంతర్జాతీయ పత్రిక ప్రతి ఏడు ప్రపంచంలోకెల్లా పెద్దవైన ఐదొందల వ్యాపార సంస్థలను, వాటి వివరాలను ఒక పట్టికగా పొందుపరచి, వాటికి రాంక్‌లిచ్చి ప్రచురిస్తారు.)

రిలయన్స్ గ్రూపు సాధించిన విజయాలు భారతదేశ చరిత్రలో మునుపెన్నడూ చోటు చేసుకోలేదు. అపారమైనవి. అనూహ్యమైనవి. కలలే గమ్యాలుగా, నిరంతరకృషితో, ముందుచూపుతో సాధించిన విజయాలవి. ధీరూభాయి గారి పట్టుదలకు, మనసుంటే మార్గముంటుంది అనే నమ్మికకు, మనం ప్రపంచ స్థాయిలో వ్యాపార సంస్థలను నిర్మించగలమన్న విశ్వాసానికి రిలయన్స్ విజయాలు ప్రతీకలు.

నేడు భారతదేశంలోని G.D.P (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు)లో మూడుశాతం ఒక్క రిలయన్స్‌దే.

ఈ విజయ పరంపర వెనుక ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉంది. అదే ధీరూభాయిగారి వ్యాపార పద్ధతులు, నమ్మకాలు, వ్యూహాలు.

- థింక్ బిగ్ (పెద్ద పెద్ద ఆలోచనలు చేయి)
- థింక్ సింపుల్ (ఆలోచనలు సులభరీతిలో ఉంచు)
- థింక్ డిఫరెంట్‌లీ (వైవిధ్యంగా ఆలోచించి, కొత్త పుంతలు ఎన్నుకో)
- థింక్ ఫాస్ట్ (వేగంగా ఆలోచించు)
- థింక్ ఎహెడ్ (ముందు చూపుతో భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకో)
- ఎయిమ్ ఫర్ ది బెస్ట్ (సర్వోత్తమమైన వాటిని కాంక్షించు)